



# సూర్య

నేటి దినపత్రిక


www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 06 ఆగష్టు 2025


# మల్కాపూర్, కొండాపూర్ నిరాశేనా?

## స్థానిక సంస్థల మండలం ముఖచిత్రం






**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రాజకీయ ముఖ చిత్రాన్ని పరిశీలిస్తే, కాంగ్రెస్ ఆధిక్యం %-% ఎస్సీ సామాజిక వర్గానికి పదవులు దూరంకొండాపూర్ మండల రాజకీయాల్లో గత రెండు దశాబ్దాలుగా మల్లేపల్లి గ్రామానికి వరుస విజయాలు లభించాయి. బీసీ, జనరల్ కోటాలో ఒకసారి జనరల్ ఒకసారి. ఎంపీపీ పదవి ఈ గ్రామానికి దక్కడం , గ్రామ . మరోవైపు, గొల్లపల్లి, సైదాపూర్, ముని దేవుని పల్లి. గ్రామాలకు ఎంపీపీ, జడ్పిటిసి లాంటి కీలక పదవులు దక్కినప్పుడు, మల్కాపూర్ వంటి పెద్ద గ్రామం మాత్రం అవకాశం దక్కలేదు. అదే విధంగా, మండల కేంద్రంగా ఉన్న కొండాపూర్ కూడా ఇప్పటివరకు ఎంపీపీ స్థానాన్ని. జెడ్పిటిసి పదవిని నీ అందుకోలేకపోవడం గమనార్హం. 2004 ప్రాంతంలో తొగర్ పల్లి. నుంచి ఎస్సీ జడ్పిటిసి గెలుపొందినా, ఆ తరువాత ఎస్సీ సామాజిక వర్గానికి పెద్దగా ప్రాధాన్యం లభించలేదు. తెలంగాణ ఉద్యమ సమయంలో కొన్ని అవకాశాలు వచ్చినా, పార్టీ అధిష్టానాలు మాత్రం సామాజిక సమతుల్యతను పాటించలేకపోయాయి. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలల్లో ఎక్కువ సార్లు గెలిచినప్పటికీ, బీఆర్ఎస్ కూడా కచ్చితమైన సామాజిక సమీకరణాలపై దృష్టి పెట్టలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఈసారి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ, జెడ్పిటిసి పదవులకు ఏ రిజర్వేషన్

## బస్తి దవాఖానను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



సిద్ధిపేట అర్బన్ మండలం కేసీఆర్ నగర్ లోని బస్తి దావఖానను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు.అటెండెన్స్, ఓ పి రిజిస్టర్, లీవ్ లెటర్ లు వెరిఫై చేశారు. రోజుకీ 60 నుండి 80 మధ్యలో పేషంట్ లు వస్తారని స్టాఫ్ నర్సు బాలమణి తెలిపారు. మెడిసిన్ అందుబాటులో ఉందా, సీజనల్ వ్యాధులకు సంబంధించి అన్ని పరికరాలు ఉన్నాయని ఆరా తీశారు. రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి సమయం ఉదయం 9.45 అయిన కూడా డ్యూటీ డాక్టర్ గైర్హాజరుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎం అండ్ ఎచ్ ఓ కీ తెలిపారు. కాలు గాయంతో దవాఖానాకి వచ్చిన రోగితో మాట్లాడుతూ.. వైద్యం ఎలా చేస్తున్నారు, డాక్టర్ అందుబాటులో ఉంటారా ప్రశ్నించగా వైద్యం బాగానే చేస్తున్నారని అందుబాటులో ఉంటారని రోగి కలెక్టర్ కి తెలిపారు. ఎలాంటి వ్యాధికైనా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేసుకోవాలని ప్రభుత్వం అన్ని సదుపాయాలు కల్పిస్తుందని తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు.

## అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు

# మొదటి పాఠశాలలుగా మార్చాలి

◆ జిల్లా కలెక్టర్, పి ప్రావిణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. మంగళవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రీస్కూల్ బోధనా విధానాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రీ ప్రైమరీ విద్య కోసం తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల లో చేర్చేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా సిబ్బంది కి సూచించారు. ఎవరు కూడా ప్రీ ప్రైమరీ విద్య



మిగతా 2 లో..

## కోట్ల విలువైన పార్కు

# స్థలం కబ్జా?

◆ మల్కాపూర్‌లో డిటీసీపీ లేఅవుట్‌లోని

◆ ఓపెన్ ల్యాండ్ ఆక్రమణ ?



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ రెవెన్యూ శివారులో, నేషనల్ హైవే పక్కనే ఉన్న అత్యంత విలువైన పార్కు స్థలం ఆక్రమణకు గురైనట్లు సమాచారం . డిటీసీపీ అంగీకారంతో ఏర్పాటు చేసిన లేఅవుట్‌లో సర్వే నంబర్ 183 లో మొత్తం భూమి లిలి69 గుంటలు (8349 స్క్వేర్ యార్డులు)లిలిగా ఉండగా, అందులో 2000.81 స్క్వేర్ యార్డులు. రోడ్లకు, 848 స్క్వేర్ యార్డులు గ్రామ పంచాయతీకి 10% ఓపెన్ ల్యాండ్ కేటాయించారు., లేఅవుట్ ఒక ఎకరం 29 గుంటల భూమిలో భాగంగా ఉన్న సుమారు 500 స్క్వేర్ యార్డుల పార్కు స్థలంను కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు అక్రమంగా కబ్జా చేసి, చుట్టూ ప్రహరీ నిర్మించినట్లు స్థానిక సమాచారం. ఈ



మిగతా 2 లో..

# అంగన్వాడి కేంద్రాలను పిల్లలకు మొదటి పాఠశాలలుగా మార్చాలి



(మొదటి పేజీ తరువాయి..)
కోసం తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్చకుండా అంగన్వాడి కేంద్రాల్లోనే చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమ పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారంతో పాటు మెరుగైన ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రాల్లోనే లభిస్తుందని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు మెరుగుపడాలంటే అంగన్వాడీ కేంద్రాలకు తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే భోజనాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు పిల్లలకు ఇచ్చే ఆహారం మెనూ ప్రకారం ఉండాలన్నారు ప్రతి చిన్నారికి అవసరమైన పోషకాహారం అందించాల్సిన బాధ్యత అంగన్వాడి సిబ్బంది పై ఉందన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్య బోధనలు బోధన ప్రమాణాలు మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని పిల్లల అభివృద్ధి పై అసెస్మెంట్ కార్డులలో విద్యార్థుల ప్రగతిని నమోదు చేయాలని చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సకాలంలో సిలబస్ పూర్తయ్యేలా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లలిత కుమారి, అంగన్వాడి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# కోట్ల విలువైన పార్కు స్థలం కబ్జా?

(మొదటి పేజీ తరువాయి..)
కోట్ల రూపాయల వరకు ఉంటుందని అంచనా. వాణిజ్యపరంగా ఎంతో కీలకమైన ఈ స్థలం, నేషనల్ హైవే పక్కనే ఉండటంతో కమర్షియల్ ప్రయోజనాల కోసం ఆక్రమించబడినట్లు తెలుస్తోంది. పార్కు స్థలం కబ్జా చేయడం వెనుక ఎవరు సూత్రధారులు? ఎవరు పాత్రధారులు? అన్న ప్రశ్నలు స్థానికుల మధ్య ఉత్కంఠను కలిగిస్తున్నాయి. డిటీసీపీ లేఅవుట్ స్పష్టంగా పేర్కొన్న పార్కు స్థలాన్ని ఆక్రమించడంపై సంబంధిత శాఖ అధికారులు, రెవెన్యూ విభాగం, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి పూర్తి రికార్డులను పరిశీలించి విచారణ చేపట్టాలి. అధికారులు చర్యలు తీసుకుని ఈ స్థలాన్ని రక్షించకపోతే, భవిష్యత్తులో మరిన్ని ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతాయని కోట్లు విలువ చేసే ఓపెన్ ల్యాండ్‌లను కబ్జా నుండి రక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అని ప్రజలు కోరుకుంటున్నారు

# మల్కాపూర్, కొండాపూర్ నిరాశేనా?

(మొదటి పేజీ తరువాయి..)
ఉంటుందో వేచి చూడాల్సిందే. అయితే, ఎస్సీ సామాజిక వర్గానికి ఇప్పటికీ ముద్రపడిన మండల అధ్యక్ష పదవులేవీ ఇవ్వకపోవడం గమనార్హం. ఓటు బ్యాంకుగా మాత్రమే ఎస్సీ వర్గాన్ని వాడుకుంటున్నాయనే ఆరోపణలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై వినిపిస్తున్నాయి. పదవులు మారొచ్చు కానీ ప్రజల తీర్పు మారదు. గడచిన 20 ఏళ్ల రాజకీయాల విశ్లేషణలో నిజమైందని కొండాపూర్ ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి ఎవరి అదృష్టం మెరవనుందో... ఏ సామాజిక వర్గానికి పదవులు లభిస్తాయో అనేది ఆసక్తిగా మారింది.

# సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి.....

## డి.ఎం,అండ్,హెచ్,ఓ డాక్టర్ ధనరాజ్....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలని సిద్దిపేట జిల్లా డిఎం,అండ్,హెచ్,ఓ డాక్టర్ ధనరాజ్ అన్నారు. మంగళవారం మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని లద్నూర్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లి ఆరోగ్య క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల ముద్దస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు కలుషితం కావడం వల్ల నీళ్ల విరోచనాలు, గ్యాస్ట్రో, ఎంట్రైటీస్, కీటక జనిత వ్యాధులకు సంబంధించి నిర్మూలన కార్యక్రమం పై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేయాలని సూచించారు. వర్షాకాలంలో సంభవించే ఆరోగ్య సమస్యలకు సంబంధించిన మందులను అందుబాటులో ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఉద్యోగులు సమయపాలన పాటించని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని నీటిని వేడి చేసి చల్లార్చి తాగాలని వేడి వేడి ఆహారం తినాలని, ఇంటి పరిసరాలు చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, సూచించారు లఈ కార్యక్రమంలో మద్దూర్, లద్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రగ్స్ రహిత మెదక్ జిల్లాగా మారుద్దాం

**టేక్మాల్ సూర్య మేజర్ న్యూస్ .**



లంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా పాలన, ప్రజాభివృద్ధిలో భాగంగా రాష్ట్రంలో నలుమూలల పేరుకు పోయిన డ్రగ్ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేసే దాంట్లో భాగంగా రాష్ట్రంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులను ఉపాధ్యాయులను వారి తల్లిదండ్రులను సభ్యులుగా చేస్తూ ప్రహరీ క్లబ్ ను కచ్చితంగా ఏర్పాటు చేయాలని 2024 జులై నెలలో ప్రభుత్వం ఉత్తర్వులను ఆదేశించడం జరిగినది. ఈ విద్యా సంవత్సరంలో భాగంగా ప్రతి పాఠశాలలో కూడా ఖచ్చితంగా ప్రహరీ క్లబ్ ను ఏర్పాటు చేయాలని లితెలంగాణ రాష్ట్ర జవహర్ బాల్ మంచ్ అధ్యక్షులు రిషికేశ్వర్ రెడ్డి గారి ఆదేశాల మేరకులి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ రెడ్డి కలిసి వినతి పత్రాన్ని సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలు మరియు ప్రైవేట్ పాఠశాలల నందు కచ్చితంగా రాష్ట్ర ఆదేశాలనుసారం ప్రహరీ క్లబ్ ను ఏర్పాటు చేసి జిల్లాలో డ్రగ్స్ రూపం మాపడంలో జిల్లా అధికారులు విద్యాశాఖ అధికారులు ముందుండి బావి భారత పౌరులను తీర్చిదిద్దంలో వంతు పాత్రను పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ రెడ్డి తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

# విద్యార్థులకు నైపుణ్యంతో పాటు క్రమశిక్షణ అవసరం..

**.రామాయంపేట మేజర్ న్యూస్**

విద్యార్థులకు నైపుణ్యంతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320 %ణ% వైస్ గవర్నర్ మురుసుపల్లి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు రామాయంపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో డాక్టర్ టీవీపి చారి లక్ష రూపాయల వ్యయంతో చేయించిన ఫర్నిచర్ ను విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు.. అనంతరం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ యువతకు అన్ని రంగాల్లో మంచి భవిష్యత్తును చూపించే వ్యక్తి బడిపంతులు అని కొని యాడారు. విద్యార్థులు చదువు విషయంలో ఒక ప్రణాళిక బద్ధంగా పోవాలని సూచించారు.. అప్పుడే వారు అనుకున్న ఆశయాలను సాధించ గలుగుతారని తెలిపారు.. ప్రపంచంలో జరుగుతున్న అన్ని విషయాల గురించి తెలుసుకోవాలని ఉద్బోధించారు.. గ్రామీణ ప్రాంతాల నుంచి యువత సివిల్ సర్వీసెస్ కు ఎక్కువగా ఎంపిక అవుతున్నారని, లైన్స్ క్లబ్ ద్వారా ప్రపంచ దేశాలను ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని ఆమె తెలిపారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన బాజీ మున్సిపల్ కౌన్సిలర్, స్థానిక లైన్స్ అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు %సవఎవ% యాదగిరి మాట్లాడుతూ గత 36 సంవత్సరాలుగా స్థానిక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు తెలిపారు. పర్యావరణ పరిశుభ్రత విషయములో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు యాదగిరి తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహాయ సహకారాలతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల%శ్రీశీ% విద్యార్థులకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్తా%శ్రీబ% మాట్లాడుతూ క్లబ్బు ఆధ్వర్యంలో విరివిగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, అవయవ దానంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ హుస్సేన్ జిల్లా చైర్మన్ వంగరి కైలాసం, జోన్ చైర్మన్ మల్లేశం, క్లబ్బు కార్యదర్శి జీడి తిరుపతి పి ఆర్ ఓ అజ్గర్, తో పాటు డాక్టర్ సుభాష్ రెడ్డి, చంద్రమౌళి, దారం రమేష్, మద్దెల రమేష్, శివకుమార్, మద్దెల సత్యం, లెక్చర్లు పాల్గొన్నారు.



# నీటి కొరత రాకుండా చూసుకోవాలి.



## జిల్లా కలెక్టర్.....హైమావతి

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....

ఇంజినీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సదుపాయాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు.మంగళవారం రోజున జిల్లా పరిధిలోని హుస్నాబాద్ పట్టణం గాంధీ నగర్ గ్రామ శివారులోగల పాలిటెక్నిక్ కళాశాల మొదటి అంతస్తులో కొనసాగుతున్న శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మొదటి విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కాలేజీలో 160 మంది విద్యార్థులు జాయిన్ అయ్యారని




డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ సౌకర్యం లేని కారణంగా హాస్టల్ వసతి లేకనే చాలా మంది 2 వ విడత కౌన్సిలింగ్ లో వేరే కళాశాల కి వెళ్ళారనీ ఇప్పటివరకు మొదటి సంవత్సరం అన్ని బ్రాంచ్ లలో 91 అడ్మిషన్ తీసుకున్నారని కాలేజ్ ప్రిన్సిపాల్ జిల్లా కలెక్టర్ కి తెలిపారు. 3 వ విడత కౌన్సిలింగ్ లో ఇంజనీరింగ్ కళాశాల మరియు డిపార్ట్మెంటాల్ అటాచ్డ్ హాస్టల్ లని పెడితే అడ్మిషన్ లు వస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అడ్మిషన్ మాత్రం పోకుండా చూడాలని అన్నారు. బాలుర, బాలికలకు వేరుగా తాత్కాలిక హాస్టల్ వసతి కొరకు అన్వేషణ చెయ్యాలని తహసిల్దార్ కి తెలిపారు. 250 పాలిటెక్నిక్ కళాశాల లో విద్యార్థులు మరియు ఇంజనీర్ విద్యార్థులు లకు సరిపడా నీటి కొరత రాకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ డిఈ తో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు. ఐఓసి రోడ్ నుండి కళాశాల ప్రాంగణం వరకు సీసీ రోడ్ పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ అధికారులు కొలతలు వేసి ఎస్టిమేట్ వెయ్యాలని తెలిపారు. కళాశాల ప్రాంగణం మొత్తం చెట్ల పొదలు తొలగించి శుభ్రం చేయించాలని డిపిఓ కి ఫోన్ ద్వారా తెలిపారు. హుస్నాబాద్ పట్టణం నుండి కళాశాల వరకు ఉదయం, సాయంత్ర వేళల్లో బస్సు సౌకర్యం కల్పిస్తానని అడ్మిషన్ పొందిన విద్యార్థులకు చదువు, మౌలిక వసతులు విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శ్రీదేవి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని అంగన్వాడీలకు అనుసంధానం చేయాలి

**- సిఐటియూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి**

**- సిడిపిఓ, తహసీల్దారులకు వినతి పత్రం అందజేత**

రామాయంపేట మేజర్ న్యూస్

అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రీ-ప్రైమరీ విద్యను ప్రారంభించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్ లు పెద్ద ఎత్తున రామాయంపేట సీడీపీఓ స్వరూప రాథోడ్, తహసీల్దార్ రజనీ కుమారిలకు వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బాలమణి మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల్లో 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలకు సుమారు 40 సంవత్సరాలుగా అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సేవలందిస్తున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను అంగన్‌వాడీల ద్వారానే సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యకు అదనపు పాఠశాలలు ప్రారంభిస్తే, మూడు నుంచి ఐదు సంవత్సరాలు విద్యార్థులందరూ ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేరితే, అంగన్వాడి కేంద్రాలు ఎత్తేసే ప్రమాదం ఉందన్నారు. ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ పథకాన్ని కూడా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆ చిన్నారుల విద్యా బోధన బాధ్యతను అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు ఇవ్వాలని , విద్యా వాలంటీర్లకు ఇచ్చే వేతనాన్ని అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ కు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ సంబంధిత పనులే కాకుండా అదనపు పనులను అంగన్వాడిలకు అప్పగించడం ప్రభుత్వం మానుకోవాలన్నారు. అంగన్వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల బాధ్యులు గౌతం, మంజుల అంగన్‌వాడీల రామయంపేట ప్రాజెక్టు అధ్యక్షురాలు మంగ, కార్యదర్శి శ్యామల, అంగన్వాడి టీచర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

2 %ఘ్మిష్ట్రవఎత్ం



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో అవాస్తవాలు నమ్మకండి:

కొల్చారం మేజర్ న్యూస్ సూర్య.....



మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వరిగుంతం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన పిడి మాణిక్యం వరిగుంతం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల్లో వచ్చిన అసత్యాలను ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్న పిడి మాణిక్యం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో వచ్చినటువంటి పుకార్లు వరిగుంతం గ్రామ సెక్రెటరీ చేతివాటం అనే విషయం పుకార్లు మాత్రమే అని సెక్రటరీ మేము డబ్బులు ఇవ్వలేదని వరిగుంతం గ్రామ ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు పిడి మాణిక్యం కు తెలిపారు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ ఇంటి ప్లానర్ ని మా ఇష్టపూర్వకంగా పిలిపించి ప్లానింగ్ తీసుకుందామని ఈ విషయంలో ఎవరికీ డబ్బులు ఇవ్వలేదని వరిగుంతం గ్రామ ప్రజలు తెలిపారు పిడి మాణిక్యం మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రైవేట్ వ్యక్తులను నమ్మి మోసపోవద్దని ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు బేస్మెంట్ కట్టడానికి లక్ష రూపాయలు గోడల నిర్మాణానికి లక్ష రూపాయలు స్లాబ్ నిర్మాణానికి లక్ష రూపాయలు పూర్తిగా ఐదు లక్షల రూపాయలు నిర్మాణాన్ని పరిశీలించి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణ బిల్లు వస్తుందని తెలియజేశారు.

# మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ,వట్టిపల్లిలో ఇంటింటి ప్రచారం.

వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.



వట్టిపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి ఆందోల్ అసెంబ్లీ కన్వీనర్ ఎం చంద్రశేఖర్ ,కార్యకర్తలకు పిలుపునిచ్చారు .మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా మండల అధ్యక్షులు అశోక్ కుమార్ గారి ఆధ్వర్యంలో, కార్యకర్తలు అందరూ కలిసి ,కేంద్ర ప్రభుత్వం ,చేపట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటి ప్రచారం నిర్వహించినారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ, లోకల్ బాడీ ఎన్నికలలో బిజెపి పార్టీ విజయం సాధించడం మా లక్ష్యం అన్నారు . ఈ కార్యక్రమంలో ఎం చంద్రశేఖర్, అశోక్, సురేష్ గౌడ్, అరవింద్, అనిల్ కుమార్ ,యాదయ్య, నాగేష్, కార్యకర్తలందరూ పాల్గొన్నారు.

## వర్షాలు లేక ఎండిపోతున్న మొక్కజొన్న పంట

రామాయంపేట మేజర్ న్యూస్

నిజాంపేట మండల వ్యాప్తంగా గత వారం రోజుల నుండి వర్షాలు లేక వేసిన మొక్కజొన్న వరి పంటలు ఎండిపోతున్నాయి. ఈ మేరకు నిజాంపేట మండలం పరిధిలోని కల్వకుంట,రజాక్ పల్లి, గ్రామాలలో వేసిన పత్తి,మొక్కజొన్న పంట ఎండిపోవడం జరుగుతుందని రైతులు ఆందోళన గురవుతున్నారు. ఈ వర్షాకాలం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని నమ్మకంతో పంటలు వేసే ఆ దేవుడు కూడా రైతులపై దయ చూపడం లేదని రైతులు భగవంతునిపై వేశారు.



# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి ఫాగింగ్ నిర్వహించాలి

**డ్రైనేజీలు క్లీనింగ్ చేయాలి, ట్యాంకులు శుభ్రపరచాలి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందాలి**

**నీరు నిల్వ ఉండకూడదు, దోమలు పుట్టకుండా - కుట్టకుండా ప్రణాళిక బద్ధమైన చర్యలు**

**మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన కలెక్టర్**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం 04 రోజులు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా కలెక్టర్. మెదక్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా వివిధ వార్డులను సందర్శిస్తూ పాత టైర్లు, గోళాలు, నీరు నిల్వ ఉండు వాటిని పరిశీలించి దగ్గరుండి పారబోయించారు. నిల్వ ఉండు ప్రదేశాల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వాలను ఉత్పత్తి చేసి దోమల సంతతిని పెంపొందించుకొని క్యూలెక్స్, ఎనా పిల్స్, దోమల రూపంలో మలేరియా, డెంగ్యూ విష జ్వరాలతో పాటు ప్రజలకు అంటూ వ్యాధులు వ్యాప్తి చెందుతాయని దోమల నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలన్నారు. మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో తప్పనిసరిగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించవలెను. అని ఇందులో భాగంగా డ్రైడే యాక్టివిటీస్ నిర్వహించవలెనని తెలిపారు తెలిపారు. గ్రామపంచాయతీలోని పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు ,ఏఎన్ఎంలు, ఎస్ ఎస్ జి మెంబర్లు మరియు మల్టీపర్పస్ వర్కర్లు ఒక టీం గా ఏర్పడి ప్రతి ఇంటి ఇంటిని సందర్శించి ఆ ఇంటిలోని పరిసరాల్లో గల నీటి తొట్లు ,పాత టైర్లు కొబ్బరి బోండాలు పూలకుండీలు ,ప్లాస్టిక్ బకెట్లు మొదలైన వాటిని పరిశీలించవలెనని చెప్పారు. అట్టి నిల్వ ఉన్న నీళ్లలో దోమల లార్వా లేకుండా నీళ్లను తొలగించవలెను. అన్నారు పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించవలెను. చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు మండల ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి లార్వా లేకుండా అన్ని ఇండ్లు ఉండే విధంగా చూడాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడవలెను అదేవిధంగా అన్ని పాఠశాలల్లో విద్యార్థులు సబ్బుతో చేతులు కడుక్కునే విధంగా అవగాహన కల్పించవలెను. అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మూగజీవాలకు ప్రభుత్వ వైద్య సేవలు సమర్థంగా అందాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మూగజీవాలకు ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, అందాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు మెదక్ జిల్లా కేంద్రంలో, శంకరంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ మంగళవారం నాడు ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కేంద్రం, శంకరంపేట మండలం లోని పశు వైద్య శాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా కార్యాలయ పనితీరును, పశువైద్యుల హాజరు, ఔషధాల నిల్వలు, రోగ నిర్ధారణ పరికరాల వినియోగం, రికార్డ్ నిర్వహణ, పశువులకు వ్యాక్సినేషన్ వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రభుత్వ పశువైద్య సేవలు సమర్థంగా, సమయానికి అందుబాటులో ఉండాలని రైతులుపశుపాలకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అన్నారు ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పశువులకు ఎలా వైద్యం చేస్తున్నారో ప్రత్యక్షంగా పరిశీలించి, మండల పశు సంపద వివరాలు , మందుల నిల్వలు అడిగి తెలుసుకున్నారు. మూగజీవాలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పశు వైద్య ఆసుపత్రి సిబ్బంది సమయపాలనతో విధులకు హాజరవుతూ సేవలు విస్తృతపరచాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటయ్య, పశువైద్యాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కొల్చారం ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు:

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య**

మెదక్ జిల్లా కొల్చారం మండలానికి నూతన ఎస్సైగా వచ్చిన మహమ్మద్ మైనుద్దీన్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ సీనియర్ నాయకులు కొల్చారం మండల గౌడ సంఘం అధ్యక్షులు వెంకట్ గౌడ్ (గజిని) శ్రీశైలం మన్నె అనిల్ మన్నె కిష్టయ్య శేఖర్ వివిధ గ్రామాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యూరియా కోసం పడి కాపులు కాస్తున్న రైతులు

**రామాయంపేట మేజర్ న్యూస్**

రైతులకు ఎరువుల కొరత ఉండడంతో నిజాంపేట సొసైటీ వద్ద రైతులు పడి కాపులు కాస్తున్నారు.రెండు రోజుల క్రితం లారీ లోడ్ యూరియా రావడంతో త్వరగా అయిపోవడం జరిగిందని రైతుల నుండి ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ ద్వారా యూరియా అందిస్తున్నామని సొసైటీ నిర్వాహకులు తెలిపారు. సొసైటీ గోదాంలో యూరియా లేకపోవడంతో రెండు రోజుల నుండి పడిగాపులు కాస్తున్నామని రైతులు ఆరోపిస్తున్నారు. యూరియా కొరత లేకుండా రైతులకు అందించాలన్నారు.

## సాయి తేజకు కలెక్టర్ సన్మానం



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

హనుమకొండలో జరిగిన అండర్-16 అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 60 మీటర్ల పరుగులో మరియు లాంగ్ జంప్‌లో స్వర్ణ పతకాలు సాధించిన సంగారెడ్డి జిల్లా అథ్లెట్ సాయి తేజను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గారు మంగళవారం సన్మానించారు. జిల్లా టీఎన్జీఓస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మొహమ్మద్ జావిద్ అలీ, కార్యదర్శి రవి పాల్గొని సాయి తేజకు నగదు బహుమతి మరియు ట్రాక్ సూట్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "సాయి తేజ లాంటి యువ ప్రతిభావంతులు జిల్లాకు గౌరవం తీసుకొస్తున్నారు. ప్రభుత్వం ఇలాంటి క్రీడాకారులకు పూర్తి సహాయాన్ని అందిస్తుంది. నిరంతర సాధనతో మరింత ఉన్నత స్థాయిలో విజయాలు సాధించాలి" అని సూచించారు.
అత్యుత్తమ శిక్షణతో గెలుపు సాయి తేజ చిన్ననాటి నుంచే క్రీడల పట్ల ఆసక్తి చూపి, శారీరక దారుఢ్యం, మానసిక స్థైర్యం, కఠిన శ్రమతో ఈ స్థాయికి చేరుకున్నాడు. అతని శిక్షకుల ప్రోత్సాహం, కుటుంబ సభ్యుల సహకారం ముఖ్య పాత్ర వహించాయి. ఈ కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ కాసిం బేగ్, టీఎన్జీఓస్ అసోసియేట్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కసిని శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు వెంకటేశం, కార్యదర్శి యాదవ్ రెడ్డి, పటాన్‌చెరు శాఖ అధ్యక్షులు ప్రమోద్, నాగేశ్వరరావు, రమేష్, రవి కృష్ణ, శ్రీనివాస్, బలరాం, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

**రామాయంపేట మేజర్ న్యూస్**

రామాయంపేట మండలం పరదిలోని శివాయ పల్లి గ్రామంలో మంగళవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ ఎస్ వెంకటయ్య అన్నారు ఈ సందర్భంగా జిల్లా పశు వైద్యాధికారి మాట్లాడుతూ పశు వైద్య శిబిరంలో పశువులకి గర్భకోశ వ్యాధుల నివారణ మరియు కృత్రిమ గర్భాధారణ అలాగే ఎదకురాని పశువులను చూడి పరీక్షలు నిర్వహించి తగిన చికిత్సలు చేయడం జరుగుతుందని మరియు కాలానుగుణంగా సోకే వ్యాధులకు టీకాలు వేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది కావున అందరూ పాడి రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది. ఈరోజు 32 పశువులకి గర్భ నిర్ధారణ మరియు సాధారణ చికిత్సలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాస్ మరియు లైవ్ స్టాక్ అసిస్టెంట్ రాజు , పంచాయతీ కార్యదర్శి అనిత మరియు సిబ్బంది స్వామి ,యాదగిరి, శ్రీకాంత్ గ్రామ పాడి రైతులు పాల్గొనడం జరిగింది.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించిన పిడి మాణిక్యం:

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య.....**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని వరిగుంతం గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణాలను పరిశీలించిన పిడి మాణిక్యం ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వం తెలిపిన వివరాల ప్రకారమే ఇంటిని నిర్మించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని బట్టి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందని ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు విషయాల్లో ప్రజలు అసత్యాలను నమ్మకుండా ఉండాలని ఏవైనా అక్రమాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అధికారులు పర్యవేక్షణలో ఉన్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొల్చారం ఎంపీడీవో రఫీక్ ఉన్నిసా హౌసింగ్ ఏఈ ప్రవళిక సెక్రటరీ శ్రీదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఉపాధి అవకాశాలు మెరుగుపరచుట.**

**జిల్లావ్యాప్తంగా 7,668 వివిధ యూనిట్లు**

**ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత.**

**గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి బాటలో మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ మండలం రాజ్ పల్లి, శంకరంపేట మండలం గవ్వల పల్లిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు కింద మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు మంజూరు చేసి ప్రస్తుతం వ్యాపారాన్ని కొనసాగిస్తున్న ఆహార ఉత్పత్తి కేంద్రాలను, ఇతర యూనిట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేసి మహిళా సాధికార తే లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వడ్డీ లేని రుణాల కింద 7,668 యూనిట్లు నెలకొల్పడం జరిగిందని,ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి సంస్థల క్రమబద్ధీకరణ పథకం, కింద 150 యూనిట్లు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు నెలకొల్పుకుని వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకొని మహిళలు ఆర్థిక బలోపేతం చెందుతున్నారని కలెక్టర్ వివరించారు. వడ్డీ లేని రుణాల కింద , ఒక లక్ష రూపాయలు నుండి 20 లక్షల వరకు రుణాలు అందించడం జరిగింది అన్నారు, అలాగే పీఎం ఎఫ్ఎంఈ పథకం కింద రెండు లక్షల నుండి 10 లక్షల వరకు రుణాలు అందించగా లబ్ధిదారుడు70% చెల్లించవలసి ఉంటుందని, 30% సబ్సిడీ తో మంజూరు చేసామని చెప్పారు.మహిళా సంఘ సభ్యులు వ్యాపారంలో మేలుకోలు తెలుసుకొని పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. మెదక్ మండలంలో రాజ్ పల్లి లో 14 వడ్డీ లేని రుణాల పథకం కింద, పీఎం ఎఫ్ఎంఈ కింద 04 స్వయం సహాయక సంఘ సభ్యులు వివిధ వ్యాపారాల నెలకొల్పి కొనసాగిస్తున్న వాటిని , శంకరంపేట మండలం 04 ,గవ్వల పల్లి లో 02 వివిధ యూనిట్లను కలెక్టర్ పరిశీలించి వ్యాపార లావాదేవీలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ డి సరస్వతి, ఏపీఎం నాగరాజు, డీజీఎం యాదగిరి, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు వెంటనే పరిష్కారం చూపాలని అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేత

**జిన్నారం మేజర్ న్యూస్:**

సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి ని కలిసి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.జిన్నారంలోని సర్వే నంబర్ ఒకటి, జంగంపేటలోని 376 రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారని, తమకు న్యాయం చేయాలని జిన్నారం, జంగంపేట గ్రామాల రైతులు మాట్లాడుతూ జిన్నారంలోని సర్వేనంబర్ ఒకటితో పాటు జంగంపేటలోని 376 సర్వేనంబర్లోని రైతుల భూములను హెచ్ఎండీఏ అధికారులు లే అవుట్లను చేసేందుకు తమ భూములను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా తమకు పొజిషన్ చూపటం లేదని తెలిపారు. తమకు ఆరువందల గజాల స్థలాన్ని కేటాయించని పక్షంలో తమ భూములను తమకుఅప్పుజెప్పాలని ప్రభుత్వాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు.జిన్నారం, జంగంపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించిందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ జంగం పేట్ మాజీ సొసైటీ చైర్మన్ శంకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, మహేష్, నర్సారెడ్డి, రమేష్, దుర్గయ్య, మ్యాదరి విట్టల్, పోచయ్య, సామయ్య, యాదగిరి, మల్లేష్, రాఘవేందర్ రెడ్డి, బ్రహ్మేందర్ గౌడ్, నిఖిల్ గౌడ్, మోహన్, అనిల్, మల్లారెడ్డి, ఈశ్వరయ్య, నర్సింలు, నాయకులు, రైతులు భారీ ఎత్తున పాల్గొని వినతి పత్రం అందజేయడం జరిగింది.




## బాధిత కుటుంబంకు అండగా నిలిచిన శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం

**రామచంద్రపురం మేజర్ న్యూస్**



రామచంద్రపురం పట్టణంలో నిన్న కురిసిన భారీ వర్షాలకు ఒక ఇల్లు కూలిపోవడం జరిగింది.అదృష్టవశాత్తు ఆ ఇంట్లో నివాసం ఉంటున్నటువంటి అమరమ్మా మరియు వారి కుటుంబ సభ్యులు డప్పు సురేష్ , డప్పు అరుణ, వారి పిల్లలు చిన్న చిన్న గాయాలతో బయటపడడం జరిగింది.ప్రస్తుతం వారు అంబేద్కర్ కాలనీ ఉన్నటువంటి యూత్ రూమ్ లో ఆశ్రయం పొందుతున్నారు.ఈ విషయాన్ని తెలుసుకున్న శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం వారికి మనో ధైర్యం కల్పించి, తమ వంతు సహాయం గా కొంత నగదు మరియు రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులు శ్రీ బాలాజీ ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి ఇంటిని నిర్మించి ఇవ్వాలని కోరారు.ఆపద సమయంలో పేద వారిని ఆదుకోవడానికి శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఎప్పటికి ముందు ఉంటుంది అని చెప్పారు.

## మున్సిపాలిటీ పరిధిలోని అల్లాపూర్ లో ఇంటింటికి మొక్కలు పంపిణీ

**తూప్రాన్: మేజర్ న్యూస్**




తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహొత్సవం భాగంగా తూప్రాన్ పురపాలక సంఘానికి 50వేల మొక్కల పంపిణీ చేయాలని వాటిలో భాగంగా ఇంటింటికి ఆరుమొక్కల చొప్పున అల్లాపూర్ లో చెట్లను పంపిణీ నిర్వహించారు, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేయడం నిర్వహించారు, కార్యక్రమంలో మెప్మా ఆర్పిలు, గ్రామ ప్రజలు మరియు మున్సిపల్ సిబ్బంది వాడ ఆఫీసర్ బాబు, శానిటేషన్ భాస్కర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ బిజెపి మద్దూరు మండల అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో బూతు స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కేంద్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. గ్రామాల్లో నెలకొన్నసమస్యల పరిష్కారానికి ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఊట్ల కొండల్ రెడ్డి, కుందారం బిక్షపతి, ఊట్ల బాల్ రెడ్డి, తరిగొప్పుల బాలయ్య, కొండూరి లింగయ్య, ఇప్ప మహిపాల్ రెడ్డి, గుడిసె కొమరయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా కార్యక్రమం

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం 'ఆరోగ్య మహిళా' కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ కోమలి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామీణ ప్రాంత మహిళల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. మహిళలకు శుభ్రమైన జీవనశైలి పాటించాలని సందేశాన్ని వైద్యులు సూచించారు. గర్భవతులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# అక్రమ కబ్జాను తొలగించిన రెవెన్యూ అధికారులు.

**కంది, ఆగస్టు 5. మేజర్ న్యూస్**



కంది మండలంలోని ప్రభుత్వ నక్షబాట దారి కబ్జా వ్యవహారంపై గ్రామస్థుల ధర్నా అనంతరం రెవెన్యూ శాఖ స్పందించింది. గత నెల 29వ తేదీ మంగళవారం గ్రామస్తులు చేపట్టిన నిరసనల ఫలితంగా, మంగళవారం అధికారులు రంగంలోకి దిగారు. ఈ సందర్భంగా కబ్జాదారుల వద్ద నుండి నక్షబాట దారిని స్వాధీనం చేసుకొని, మళ్లీ రైతుల కోసం అందుబాటులోకి తెచ్చారు. ఈ చర్యలో కంది మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), సర్వేయర్, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. గ్రామస్థులు ఈ పరిణామాన్ని స్వాగతించి, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధ్యతలో భాగస్వాములు కండి

**అందోల్ మేజర్ న్యూస్ :**



బాధ్యతలో పట్టణ వాసులు భాగస్వాములు కావాలని జోగిపేట పట్టణ ఎస్ఐ పాండు గౌడ్ పిలుపునిచ్చారు. మన పట్టణం - మన రక్షణ - మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని ఓ రైస్ మిల్లు యజమాని జోగిపేట పోలీస్ స్టేషన్ కు నాలుగు సోలార్ సీసీ కెమెరాలను బహుకరించారు. దీంతో యజమాని ఏండి అలీకి స్థానిక ఎస్ఐ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను అరికట్టవచ్చని, సీసీ కెమెరాల ఏర్పాటుకు వ్యాపారస్తులు, ప్రజా ప్రతినిధులు మన బాధ్యతగా తీసుకోని ముందుకు రావాలని ఆయన కోరారు.

# చిన్న ఘనాపూర్ లో సోలార్ లైట్ ఏర్పాటు:

**కొల్చారం మేజర్ న్యూస్ సూర్య......**

మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని చిన్నఘనపూర్ గ్రామంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సహకారంతో సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి సోలార్ సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయించినందుకు ఎంపీ రఘునందన్ రావు కి చిన్నఘనపూర్ గ్రామస్తులు తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బిజెపి నాయకులుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఘన్పూర్ హరీష్ మండల ప్రధాన కార్యదర్శి పల్లె రవికాంత్ చిన్న ఘనపూర్ బూత్ అధ్యక్షులు మంద మహేష్, నాయకోటీ గోవర్ధన్ జిల్లా నాయకులు అంజగౌడ్ మరియు యువమోర్చా నాయకులు కొత్త కిరణ్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆధార్ బేస్ అటెండెన్స్ విధానం మినహాయించాలి

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. లక్ష్మీనారాయణ డిమాండ్




**సంగారెడ్డి, ఆగస్ట్ 5: మేజర్ న్యూస్.** ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న ఫీల్డ్ స్టాఫ్‌ను ఆధార్ ఆధారిత అటెండెన్స్ విధానం నుండి మినహాయించాలంటూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి. లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం సంగారెడ్డిలోని జిల్లా వైద్యశాఖ కార్యాలయం ఎదుట అబాస్ ట్రగుల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, "ఫీల్డ్ స్టాఫ్ రోజూ వైద్య కేంద్రాలకు వెళ్లి ఆధార్ బేస్ అటెండెన్స్ కోసం హాజరు చూపించేందుకు వాహన సదుపాయం కూడా లేకుండా తమ సొంత ఖర్చులతో ప్రయాణించడం తీవ్రంగా బాధాకరం. ప్రభుత్వం వాహన సౌకర్యం కల్పించకపోతే ఇలా చేయడం వేదింపుగా మారుతుంది," అని అన్నారు. ఇంటర్నెట్ ఖర్చులు, సెల్‌ఫోన్లు తమ ఖర్చుతో వినియోగించడం కూడా ఉద్యోగులపై అదనపు భారం పెడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం తమకే స్మార్ట్‌ఫోన్లు, ఇంటర్నెట్ బ్యాలెన్స్ లభ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. "24 గంటలు విధుల్లో ఉండే ఆరోగ్యశాఖ ఉద్యోగులను ఆధార్ అటెండెన్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షించడం, ప్రెజెంట్ లేకపోతే నోటీసులు పంపడం వంటి చర్యలు మానసిక వేదనకు గురిచేస్తున్నాయి," అని లక్ష్మీనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం నాలుగు గంటల తరువాత ఎలాంటి నివేదికలు తమ వద్ద నుంచి ఆశించవద్దని ప్రభుత్వాన్ని కోరారు.

# వర్షంతో వనికిన ప్రజలు... ఇల్లు కూలి రోడ్డున పడ్డ కుటుంబం..

## భారీ వర్షాల దాటికి ఇల్లు నేలమట్టం... బాధితులకు సహాయం అందించిన బాలాజీ ఫౌండేషన్..



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు నియోజకవర్గ వ్యాప్తంగా గత రాత్రి భారీ వర్షానికి పాత నివాస గృహాలు పూర్తిగా కూలిపోయాయి, అదృష్టవశాత్తు ఆ ఇంట్లో నివాసం ఉండే కుటుంబనికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు, అమరమ్మ కుటుంబం, డప్పు సురేష్, డప్పు అరుణ పిల్లలకు చిన్న చిన్న గాయాలు అయ్యాయి, విషయం తెలుసుకున్న బాలాజీ ఫౌండేషన్ సభ్యులు రెండు నెలలకు సరిపడే సామాగ్రి, కొంత నగదు అందజేయడంతో ఆ కుటుంబం అంతా బాలాజీ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం మాట్లాడుతూ... గత రాత్రి భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ, జలమయమయ్యాయి, పాత నివాస, గృహాలు మొత్తం నేలమట్టమయ్యాయి, రోడ్డున, పడ్డ కుటుంబాలకు తన వంతు, సహాయం అందించారు. వర్షాల దాటికి, ప్రమాద స్థలాలని పర్యవేక్షించి స్థానిక కుటుంబ బాధితులకు తాత్కాలిక ఆశ్రయం ఏర్పాటు చేశారు. ప్రభుత్వం వెంటనే, ఇల్లు కోల్పోయిన, కుటుంబానికి తక్షణమే గృహాలు ఏర్పాటు చేసి ఇవ్వాలి అని బాలాజీ ఫౌండేషన్ సభ్యులు కోరారు.

# కాళేశ్వరం విషయంలో కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు చేస్తోంది:

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**సంగారెడ్డి, మేజర్ న్యూస్.**



తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీష్ రావు ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్ద ఎత్తున వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎమ్మెల్యేలు మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. సందర్భంగా మీడియాతో మాట్లాడిన చింతా ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. "చరిత్రలో ఇంత కక్ష సాధింపు రాజకీయాలు నడిపించే ముఖ్యమంత్రిని చూడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేస్తోంది," అని వ్యాఖ్యానించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రారంభానికి ముందు కావాలనే కరెంట్ కట్ చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలోని ఏ వర్గం సంతోషంగా లేదని, గతంలో కేసీఆర్ హయాంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరిగాయని గుర్తుచేశారు. మాణిక్ రావు మాట్లాడుతూ, "కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్ర రైతులకు నెరవేరిన కలలేనెక్కువ. ఈ ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు. హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో అన్ని వాస్తవాలను ఓపికగా, స్పష్టంగా వివరించారు," అని చెప్పారు. చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అసత్య ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది అని ఆరోపించారు. "పిల్లర్ కుంగడంపై కూడా కుట్రలు చేస్తున్నట్టు అనిపిస్తోంది. డ్యామేజ్ అయిన ప్రాజెక్టుల్ని వెంటనే మరమ్మతులు చేశారు, కానీ దీనిపై రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు చేస్తున్నారు," అని అన్నారు. ఇతర అంశాల్లో మాట్లాడుతూ, "గోదావరి నీళ్లను ఆంధ్రప్రదేశ్‌కు తరలించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకరిస్తోందన్న ఆరోపణలూ వినిపిస్తున్నాయి. చంద్రబాబుకు మద్దతుగా కాంగ్రెస్ పని చేస్తోంది," అని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టుకు అనుమతులు లేకుండానే కాంగ్రెస్ పార్టీ జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసింది. అవినీతికి పాల్పడిన పార్టీయే ఇప్పుడు బిఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తోంది," అని విమర్శించారు.

# తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం దురదృష్టకరం



### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, బుచ్చిరెడ్డి

**సంగారెడ్డి, ఆగస్ట్ 5: మేజర్ న్యూస్**

తెలంగాణ తల్లి విగ్రహాల తొలగింపును తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి కలెక్టర్ పీ. ప్రావీణ్య కు వినతిపత్రం అందజేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని తొలగించే చర్యలపై వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, "తెలంగాణ తల్లి విగ్రహాల రూపురేఖలను మార్చడం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న దురదృష్టకరమైన చర్య. ఇది తెలంగాణ భావోద్వేగాలను కించపరచడం కాదా?" అని ప్రశ్నించారు. బుచ్చిరెడ్డి మాట్లాడుతూ, "ఈ విగ్రహాన్ని 2015 జూన్ 2న అప్పటి మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, కలెక్టర్ రాహుల్ బొజ్జా, ఎమ్మెల్యేలు బాబు మోహన్, మదన్ రెడ్డిలతో కలిసి ప్రజల సాక్షిగా ఆవిష్కరించారు. ఇప్పుడు అదే విగ్రహాన్ని తొలగించడమంటే తెలంగాణ తల్లి మీదే అవమానం," అని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేయడం, విగ్రహాలను తొలగించడం కాంగ్రెస్ వారి కుసంస్కారానికి నిదర్శనం," అని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించిన 2001 తర్వాత "తెలుగు తల్లి ఎవరి తల్లి?" అని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. "ఉద్యమ సమయంలో బీఎస్ రాములు గారు తెలంగాణ తల్లికి ప్రత్యేక రూపాన్ని ఇవ్వడానికి ప్రయత్నించారు. ఇప్పుడు ఆ తల్లిని అవమానించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలు ఇది సహించరు," అని బుచ్చిరెడ్డి స్పష్టం చేశారు. అంతేకాక, "మూడు సంవత్సరాల్లో తిరిగి అధికారంలోకి %దీ=వా% వస్తుంది. అప్పుడు ఈ తప్పుడు చర్యలన్నిటికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారు," అని ధీమాగా చెప్పారు. ఈ కార్యక్రమంలో చింత సాయినాథ్, జీవి శ్రీనివాస్, వీరేశం, ముభిన్, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి



**మునిపల్లి సూర్య మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం నాడు జిల్లా వైద్య అధికారి నాగ నిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి వైద్యం ఎలా అందిస్తున్నారు అంటూ రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు ఆమె సూచించారు. ఆమె వెంట డాక్టర్ సంధ్యారాణి, పిహెచ్ఎన్ చంద్రబాను, ఎస్తరే, సూపర్వైజర్ విజయలక్ష్మి , సిబ్బంది ప్రియలత తదితరులు ఉన్నారు.

# ప్రాజెక్టుపై విద్వేషాలు మాట్లాడోద్దు...

## కేసిఆర్, కేటిఆర్, హరీష్ లు దుష్పచారం ఖండిస్తున్నాం

## మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్

**సంగారెడ్డి-, మేజర్ న్యూస్ (ప్రతినిధి):**

తెలంగాణ రాష్ట్రంలో తమ ఉనికి కాపాడుకోవడానికి మాజి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజి మంత్రులు కేటీఆర్, హరిష్ రావులు బనకచర్ల ప్రాజెక్టు పై లేని పోని మాటలు మాట్లాడుతున్నారని మెదక్ పార్లమెంట్ టిడిపి కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ దుయ్యబట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ నాయకులు పబ్బం గడుపుకోవడానికి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టి బనకచర్ల ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చారని, పార్టీనీ కాపాడుకునేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమారుడు కెటిఆర్, అల్లుడు హరీశ్ రావులు ప్రాజెక్టు పై అసత్య ఆరోపణలు చేస్తూ వితండవాదం చేస్తూ టి. టిడిపిని తెలంగాణలో బలోపేతం కాకుండా దురుద్దేశంతో ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బనకచెర్ల ప్రాజేక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలిస్తుందని పేర్కొన్నారు. ఇరు రాష్ట్రాల వాటను కేంద్రం ప్రభుత్వం పరిశీలిస్తుందని తెలిపారు. గోదావరి వరద నీటి విషయం లో టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేష్ ల పై అసత్య ఆరోపణలు చేస్తూ తెలుగుదేశం పార్టీని తెలంగాణ లో అనగదొక్కే కుట్రలు చేస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు పై రెండు రాష్ట్రాల విజ్ఞప్తులను కేంద్రం పరిశీలనలో ఉందని అప్పుడే బి.ఆర్.ఎస్ నాయకులు వితండవాదంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ న్నారని ఈ మాటలు జగన్మోహన్ రెడ్డి, కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏమయ్యాయని, కేసీఆర్ రాయలసీమకు వెళ్లి గోదావరి నీరు ఇచ్చి రత్నాల సీమ చేస్తా అన్నప్పుడు ఏమయ్యిందని ప్రశ్నించారు. తెలంగాణ బిల్లుకు వ్యతిరేకంగా పార్లమెంట్ లో ప్లకార్డులు పట్టుకున్న జగన్, తెలంగాణా కు వ్యతిరేకంగా పనిచేసిన జగన్మోహన్ రెడ్డి కి కేసీఆర్ బి.ఆర్.ఎస్ నాయకులకు స్నేహితుడు అయ్యారని, కెసిఆర్ కి రాజకీయ భిక్ష పెట్టిన తెలుగుదేశం పార్టీని శత్రువుగా చూశారని ఈ సందర్భంగా తెలిపారు. తెలుగుదేశం పార్టీని ఆంధ్రపార్టీని చెబుతూ ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకొనే రోజులు పోయాయని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు రాయలసీమను రతనాల శీమనుచెస్తానని, రెండు తెలుగు రాష్ట్రాల నుండి ప్రవహిస్తున్న గోదావరి,క్రిష్ణా నదుల నీటిని పై అసత్య మాటలు మాట్లాడోద్దని పేర్కొన్నారు.



# ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయండి

### కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్

### ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మాజీ మంత్రి హరీష్ రావు ని బద్నాము చేస్తూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి మంత్రులు ఇందులో అవినీతి లేకున్నా అవినీతి ఉందని బూచిగా చూపిస్తూ ఈ నివేదికను ఒక రాజకీయ కుట్రగా రేపు స్థానిక సంస్థలో జరిగే ఎన్నికల్లో లబ్ధి పొంది ఉమ్మడి మెదక్ జిల్లా మరియు నారాయణఖేడ్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అవినీతి ఆరోపణలు చేసి లబ్ధి చేకూరాలని కాంగ్రెస్ నాయకులు ఒక పథకం ప్రకారం ఈ నివేదికను రూపొందించారు ఇది కమిషన్ ఇచ్చిన నివేదిక కాదు కాంగ్రెస్ ఇచ్చిన నివేదిక అని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మంగళవారం అన్నారు బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు స్థానిక ఎమ్మెల్యేగా నేను మరియు చంటి క్రాంతి కిరణ్ మాణిక్ రావు మా నియోజకవర్గ రైతులను ప్రతి పంటకు సకాలంలో సాగునీరు వచ్చే విధంగా చేసి వారిని బలోపేతం చేద్దామని ఈ ప్రాజెక్టుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఒప్పించి మెప్పించి మేము శాంక్షన్ చేయించి తీసుకురాగా ఇప్పుడు ఉన్న మంత్రి మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు వారి ఎమ్మెల్యేలు ఎంపీలు దానికి పనులు చేయకపోగా ఈ మూడు నియోజకవర్గాల రైతులకు అన్యాయం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ధ్వజమెత్తారు బిడ్డ కాంగ్రెస్ నాయకుల్లారా బసవేశ్వర ప్రాజెక్టు పనులు పూర్తి చేయకపోతే రేపు వచ్చేది మా ప్రభుత్వమే మేము పూర్తి చేసి ఈ నియోజకవర్గాల ప్రజలకు సాగునీరును అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ జిల్లా పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ఎన్నార్ సన్మాన సభ విజయవంతం

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



ఎన్నార్ ఆత్మీయ సన్మాన సభను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్ కన్వేషన్ లో ప్రముఖ గాయకులు అయిదాల సునీల్ సభాధ్యక్షతన జరిగింది. అతిథులకు ఆహ్వానం మాతంగి చిరంజీవి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి చంద్రశేఖర్, మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ హైకోర్టు అడ్వకేట్, బహుజన మేధావి కదిరె కృష్ణ ఎన్నార్ అంటరానితనం, ఆత్మగౌరవం, విద్య, ఎస్సీ వర్గీకరణ, సామాజిక చైతన్యం కోసం జహీరాబాద్ లో ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సన్మానానికి ఎన్నార్ అర్హులని అభినందించారు. సమాజం కోసం కృషిచేసిన వారిని సన్మానించడం చాలా సంతోషమని, విద్య ద్వారానే గౌరవం పెరుగుతుందని, ప్రతి ఒక్కరు చదువుకుని గొప్పగా ఎదగాలని సూచించారు. దండోరా ఉద్యమకారులు బి. అమృత్, కె. ప్రేమ్ దాస్, స్వామిదాస్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిరంజీవి ప్రసాద్, దేవదాస్, మాజీ జడ్పీటీసీ రాందాస్, సొసైటీ చైర్మన్ మచ్చేందర్, డైరెక్టర్ వంశీ, జయరాజు, రాంచందర్, కవెల్లి కృష్ణ, మాతంగి చిరంజీవి, దన్ రాజ్, సురేష్, శివరాజ్, ప్రకాశ్, రాజారత్నం, ఏవన్, మార్పుకళామండలి కళాకారులు, ఎన్నార్ శిష్యులు పాల్గొన్నారు.







# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి వినతి పత్రం అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిరుపేదలకు అర్హులైన వారికి లాటరీ సిస్టం ద్వారా ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందని దానిలో మిగిలిన 5% పనిని వెంటనే పూర్తి చేసి ఆ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కి మంగళవారం వినతిపత్రం అందజేసిన ఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోతే వీరి కోసం ఎంతవరకైనా కొట్లాడి వారికి ఇండ్లను పంపిణీ చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు

# మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలి

## అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా దృష్టితో ముందుకెళ్లాలి. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి. జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్‌లో గల మహిళా ప్రాంగణం సమీపంలో ఉన్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకును జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య మంగళవారం సందర్శించి, నిర్వహణ, సేవల నాణ్యతను పరిశీలించారు .డిఆర్డిఏ జిల్లా మహిళా సమైక్య ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఈ బంక్‌ను మహిళలే స్వయంగా నిర్వహిస్తుండడం చాలా గర్వకారణమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మహిళలు కోటీశ్వరులుగా మారడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు . ప్రభుత్వం మహిళలకోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు . మహిళల చేతిలో పెట్రోల్ బంక్ నిర్వహణ అన్నది మహిళా సాధికారతకు ఒక మైలురాయి అన్నారు. మహిళలు ఇప్పుడు ఉద్యోగాలకే పరిమితమయ్యే స్థాయిలో కాకుండా, ఉద్యోగాలను సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు . మహిళల చేతుల్లో ఉన్న ఈ పెట్రోల్ బంకు ఒక ఆదర్శంగా నిలవాలని అన్నారు . పెట్రోల్ బంక్ లో నిర్వహణ సంబంధిత వివిధ అంశాలను పరిశీలించారు. ముఖ్యంగా స్టాక్ రిజిస్టర్, రోజువారి అమ్మకాలు, యూపీఏ ట్రాన్సాక్షన్ వివరాలను పరిశీలించి, ఖచ్చితమైన లెక్కలు ఉండాలని సూచించారు. అలాగే, వినియోగదారులకు అనుకూలంగా స్టాక్ బోర్డు, సిటిజన్ చార్ట్, అత్యవసర నెంబర్లు స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. అమ్మకాలు పెంచుకునే విధంగా ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలి అని హితవు పలికిన కలెక్టర్ , ఖాళి బాటిల్స్ లలో పెట్రోలు అమ్మకూడదు ఇది చట్ట విరుద్ధం. లీగల్ మెట్రాలజీ శాఖ తరచుగా తనిఖీలు చేసి నాణ్యత, పరిమాణాలను నిర్ధారించడం జరుగుతుందని తెలిపారు. అలాగే, బంక్ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మౌలిక అవసరాలను కల్పించాలన్నారు. ఈ సందర్భముగా కలెక్టర్, పెట్రోలు పోసుకోవడానికి వచ్చిన వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులు మహిళలు నడుపుతున్న బంక్‌లో సురక్షితంగా, వేగంగా సేవలు అందుతుండటంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఏ సూర్యారావు , ఏ పి ఎం లు సంబంధిత అధికారులు, జిల్లా మహిళా సమైక్య ప్రతినిధులు , బంక్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ధర్మం వైపు నడవండి...!

**- సిద్దేశ్వరానందగిరి మహారాజ్**



**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరూ ధర్మం వైపు నడుస్తూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ 1008 వైరాగ్యశిఖామణి అవధూతగిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రావణ మాసం సందర్భంగా ఆశ్రమంలో ఉదయం నాదస్వరం, గణపతి పూజ, గోపూజ, వేద పారాయణం నిర్వహించారు. జ్యోతిర్లింగాలకు నిత్యం రుద్రాభిషేకం, సహస్రబిల్వార్చన, ఇష్టలింగ పూజ, బసవ స్తోత్రం, భజన సంకీర్తన కార్యక్రమాలు నిత్యం కొనసాగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక భక్తులు హాజరై పూజలు నిర్వహించారు. వేద విద్యార్థులు నిర్వహిస్తున్న వేద పారాయణంతో ఆశ్రమ పరిసరాలు వేద మంత్రాలకు ప్రతిధ్వనిస్తున్నాయి. ఈ సందర్భంగా ఆశ్రమ పీఠాధిపతులు భక్తులకు ప్రవచనామృతం అందించారు. శ్రవణం అంటే వినడమని, ప్రతి ఒక్కరు మహర్షులు, పీఠాధిపతులు చెప్పేది శ్రద్ధగా విని ధర్మం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కాగా ఆశ్రమ ఉత్తర పీఠాధిపతి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అర్ధచాతుర్మాస దీక్ష కొనసాగుతోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మాతృశ్రీ అనసూయ మాత, ఆనందగిరి మాత, నందినీశ్రీగిరి, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# భూభారతి సమస్యల పరిష్కారం వేగవంతం చేయండి



**పాపన్నపేట మేజర్ న్యూస్:**

భూభారతిలో రైతుల నుండి వచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కారం చేయాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి సూచించారు. మంగళవారం ఆమె పాపన్నపేట మండల తహశీల్దార్ కార్యాలయం సందర్శించారు. భూభారతి లో వచ్చిన సమస్యలు వాటి,పరిష్కారం కోసం తీసుకుంటున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యల పూర్వాపరాలు తెలుసుకొని,ఆధారాలు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. తహశీల్దార్ సతీష్,సిబ్బంది ఉన్నారు.

# మైనర్ అమ్మాయిల జోలికి వెళ్ళినా తీసుకెళ్లినా జైలుకే సీఐ వెంకట్ రెడ్డి

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం సిఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత మైనర్ అమ్మాయిలను మోసపుచ్చి వెంటపడటం తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు ఎవరైనా మైనర్ అమ్మాయిల జోలికి వెళ్లిన తీసుకెళ్లిన లేదా సహకరించిన ఫోక్స చట్టం ప్రకారం 14 సంవత్సరాలు లేదా యావత్ జీవ శిక్ష పడుతుందన్నారు తల్లిదండ్రులు పిల్లలపై ముఖ్యంగా ఫోన్ వాడకం చాటింగ్ విషయంలో నిగా పెట్టాలని సూచించారు

# బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించాలి

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి .

## అదనపు కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లాలో బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) మాధురి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదనపు కలెక్టర్ అధ్యక్షతన బయో మెడికల్ లిస్ట్ మేనేజ్మెంట్ 2016 అమలుపై జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వాసుపత్రులు , ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పటల్%శ్రీ% ల నుండి బయో మెడికల్ వర్గాల సేకరణ, వ్యర్థాల నిర్వీర్యం పనులు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆరోగ్య సంరక్షణ సంస్థలు (హాస్పిటల్ లు, ల్యాబ్లు, క్లినిక్) ఇలాంటి అనుమతులు పొందకుండా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తే సంబంధిత సంస్థలను మూసివేయడానికి బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం ప్రకారం ఆదేశాలు జారీ చేయాలని అధికారులను ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లా లోని కొన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలు పాటించకపోవడం తమ దృష్టికి వచ్చిందని అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ హాస్పటల్ లకు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ 2016 చట్టం పై మొదటగా రెండు వారాల పాటు అవగాహన కార్యక్రమాలు , జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, ఈ,ఈ, పిసిబి కలిసి నిర్వహిస్తారని . తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి అవసరమైన అనుమతులు పొందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి హెల్త్ కేర్ సెంటర్‌తో ఫాలో అప్ చేయాలని ఈ,ఈ , పీసీబీ అధికారులకు సూచించారు. హెల్త్ కేర్ ఫెసిలిటీస్లు, కామన్ బయో -మెడికల్ వెస్ట్ ట్రీట్మెంట్ ఫెసిలిటీస్ తో సమన్వయము కలిగి ఉండాలని, వ్యర్థాల నిర్వహణలో విధివిధానాలను పాటించాలని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అన్ని ఆరోగ్య సంస్థలు తమ బాధ్యతను గుర్తించుకొని ఇబ్బందులు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. బయో మెడికల్ విర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతుంది అని అందువల్ల హెల్త్ కేర్ ఫెసిలిటీ సంస్థలు పాటించాలన్నారు . అందుకు అనుగుణంగా అన్ని అనుమతులు తీసుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎన్విరాన్మెంటల్ రీజినల్ ఇంజనీర్ గీత సఫారీ, జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ నాగ నిర్మల ,గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రకాష్, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ పద్మ, ప్రైవేట్ హాస్పిటల్ ప్రతినిధి ప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ ఇంజినీర్లు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అనేది ఒక ఒక అద్భుతం అది కేసీఆర్ వల్లనే సాధ్యమైంది

## కెసిఆర్ గారిని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కావాలని బద్నాం చేస్తుంది

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

కాళేశ్వరం లాంటి అద్భుతమైన కట్టడం కేవలం కేసీఆర్ వల్లనే సాధ్యమైందని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నాడు మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు తన్నీరు. హరీష్ రావు గారు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కాళేశ్వరం ప్రాజెక్టు పైన ఇచ్చిన పవర్ ప్రజెంటేషన్ ను మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మెదక్ జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు హేమలత శేఖర్ గౌడ్, మాజీ ఉపాధ్యక్షురాలు యం. లావణ్య రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్ లు మరియు మెదక్, నర్సాపూర్ పార్టీ నాయకులతో వీక్షించారు. అనంతరం మాట్లాడుతూ... కాళేశ్వరం ఒక పెద్ద ప్రాజెక్టు అది కెసిఆర్ వల్లనే సాధ్యమైంది అన్నారు. అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో కొలువై ఉన్నాడని అన్నారు. కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం బాగుపడుతుందని కెసిఆర్ ఈజ్ కెసిఆర్, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా ఏమీ చేయలేరని అన్నారు. భవిష్యత్తులో రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమే అన్నారు. తెలంగాణ రైతులను కాపాడుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పైన మాజీ మంత్రి హరీష్ రావు గారు పవర్ ప్రజెంటేషన్ చేసిన విధానాన్ని విన్న నాయకులందరూ గ్రామాలలో మండలాలలో పట్టణాలలో మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి, తాజా మాజీ జెడ్పీ అధ్యక్షురాలు. హేమలత శేఖర్ గౌడ్ ,మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి, మెదక్, రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ లు. మల్లికార్జున గౌడ్,పల్లె. జితేందర్ గౌడ్,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, హవేలీ ఘనపూర్, శంకరంపేట్ ఆర్, నిజాంపేట్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి పట్లూరి రాజు, సుధాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జయరాజ్ ఆర్ కె శ్రీనివాస్ ,భీమరి. కిషోర్, విజయలక్ష్మి,పట్టణ పార్టీ కోకన్వీనర్లు లింగారెడ్డి జుబేర్ అహ్మద్, కండేల.సాయిలు మెదక్, నర్సాపూర్ నియోజకవర్గంలోని ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మంగళమాత అమ్మవారికి మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ప్రత్యేక పూజలు



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపాలిటీ శివారులోని గండిగూడెం మంగళ మాత ఆలయాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. అనంతరం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ... శ్రావణ మాసంలో ఆలయంలో అమ్మవారికి నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి'ని, స్థానిక నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య, కార్మిక నాయకులు లకన్ సింగ్, ఉద్యానంద్, ధర్మేందర్ యాదవ్, తీవారీ, సంతోష్, తూపని, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధి కి ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

విద్యాభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించాలని గుర్రాలగొంది తాజా మాజీ ఎంపీటీసి ఆకుల హరీష్ అన్నారు. మంగళవారం గుర్రాలగొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన స్వంత నిధులతో నియమించిన విద్యావాలంటీర్ కు వేతనం ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్బంగా హరీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ తో పాటు , పోటీ పరీక్షల కు సంబంధిచిన మెటీరియల్ ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం విద్యార్థులు, తల్లి తండ్రుల కోరిక మేరకు తన స్వంత డబ్బులతో ఒక విద్యావాలంటీర్ ను నియమించి ప్రతి నెల 5,000 వేతనం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థులు తమవంతుగా పాఠశాల అభివృద్ధి కి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# యువకుడు అనుమానాస్పద మృతి.

**వట్టిపల్లి. సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని షాహెద్ నగర్, గట్టుపల్లి, మణూర్ మండలం ఉసిరిక పల్లి గ్రామ శివారు సందున గల, దుర్గమ్మ వాగు వద్ద, ఆర్ అండ్ బి రోడ్డు సమీపమున, సింగూరు నిలువ నీటిలో, ఓ యువకుడు అనుమానాస్పద మృతి చెందినాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము, వట్పల్లి మండలం గౌతపూర్ గ్రామానికి చెందిన తేజ వయస్సు 23 సంవత్సరాలు కనిపించడం లేదని, కుటుంబ సభ్యులు సోమవారము వట్పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినారు. వట్టిపల్లి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసినారు. మంగళవారం వాగు వద్ద ,తేజ ,మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చినారు. పంచనామా నిర్వహించి, కేసు నమోదు చేసి, విచారణ చేపట్టినారు.